పేదల సంక్షేమమే ధ్యేయం

- ప్రజాపాలన దినోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన జాతీయ జెండాలు
- గౌరవ వందనం సమర్పించిన అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు


కొందుర్గు: గాలిగూడ గ్రామ పంచాయతీ వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్


కొత్తూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య


నందిగామ: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రాజేశ్వర్


చేవెళ్ల: ముడిమ్యాల పీఏసీఎస్ సొసైటీ వద్ద జెండా ఆవిష్కరణ

షాద్‌నగర్‌రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఆర్డీఓ కార్యాలయంలలో ఆర్డీఓ వెంకట మాధవరావు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ జయంత్‌రెడ్డి, ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, కమ్మదనం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ విద్యుల్లత జాతీయ జెండాలను ఎగురవేశారు. డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో ఏడీ రాజారత్నం, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ నిషాంత్ కుమార్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చేవెళ్ల: మండలంలోని ముడిమ్యాల, చేవెళ్ల సొసైటీల వద్ద చైర్మన్‌లు గోనే ప్రతాప్‌రెడ్డి, డి.వెంకట్‌రెడ్డిలు పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం జెండాను ఎగురవేశారు. పంచాయతీల వద్ద, ప్రభుత్వ కార్యాలయల వద్ద ప్రత్యేకాధికారులు, అధికారులు జెండాలను ఎగురవేశారు.


కొందుర్గు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం తహసీల్దార్ రాజేశ్వర్ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ ప్రసాద్,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుమతి, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు జెండాను ఆవిష్కరించారు.

కొత్తూరులో..

మండల కేంద్రమైన కొత్తూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ నర్సింహా రావు, మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ లావణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీఓ ప్రవీన్‌కుమార్, డీటీ రాకేశ్‌కుమార్, ఎంపీఓలు లాలయ్య, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: మున్సిపాలిటీలో కమిషనర్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకయ్య మంగళవారం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని మోకిల, మిర్జాగూడ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో ఎంపీడీఓ పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ కాంతారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ అన్వర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శంకర్‌రాథోడ్, మండలంలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు మంగళవారం జెండాలను ఆవిష్కరించారు.


ఫోటో: 17సిహెచ్‌వి82- శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ


షాద్‌నగర్‌రూరల్: క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


షాద్‌నగర్‌రూరల్: జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి


షాద్‌నగర్‌రూరల్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీఓ వెంకటమాధవరావు


షాబాద్: తాళ్లపల్లి జీపీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న పంచాయతీ కార్యదర్శి


కేశంపేట: మండల పరిషత్ కార్యాలయంలో..


షాబాద్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద..

క్లుప్తంగా

అన్నదానం.. మహాదానం

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

నందిగామ: అన్నదానం మహాదానం అని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మామిడిపల్లిలో వినాయకుడి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వవిఘ్నాలు తొలగించే వినాయకుడి వద్ద అన్నదానం ఏర్పాటు చేయడం, ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించడం భక్తి పారవశ్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనులు ప్రారంభం

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ నుంచి గాలిగూడ బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనాల రాకపోలకు ఇబ్బందిగా మారింది. ఈ సందర్భంగా రోడ్డు రీబీటీ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి రాజు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చౌదరిగూడ మండలంలో రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయన్న విషయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ లాల్‌పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి రోడ్డు రీబీటీ కోసం రూ.2కోట్లు మంజూరు చేశారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, ఆంజనేయులు, సలీం, గోబ్రియా నాయక్, సత్యనారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మతులు

షాబాద్: సొంత డబ్బులతో రోడ్డుపై గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టినట్లు తాళ్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అక్కమొల ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ బాస నర్సింలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌గూడ నుంచి తాళ్లపల్లి వరకు నాగులచెరువు కట్ట వద్ద రోడ్డుపై పడిన పెద్ద పెద్ద గుంతలను మట్టిపోసి పూడ్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు తాళ్లపల్లి, తిమ్మారెడ్డిగూడ, ఏట్ల ఎర్రవల్లి, మక్తగూడ, రేగడిదోస్వాడ తదితర గ్రామాలకు వెళ్లే బస్సులు ఈ రోడ్డుపై వెళ్లడంతో పూర్తిగా గుంతలు పడి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఎవరూ స్పందించకపోవడంతో సొంత డబ్బులతోనే మట్టితో గుంతలు పూడ్చివేశామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జంగయ్య, బాల్‌రాజ్, నాగని రామకృష్ణ తదితరులు ఉన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నందిగామ: బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కొత్తూరు మండల కేంద్రంలోని బైపాస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంగళవారం క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర సచివాలయానికి, తెలంగాణ అమరజ్యోతికి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చింది. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ, నాయకులు దేవేందర్ యాదవ్, సోమ్లానాయక్, మాదారం నర్సింహ, కుమార్, యాదగిరి, మల్లేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెరియర్ రామస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి

భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు నాగని రామకృష్ణ

షాబాద్: పెరియర్ రామస్వామిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు నాగని రామకృష్ణ(ఆర్కే) పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌గూడ చౌరస్తాలో పెరియర్ రామస్వామి 146వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, ఆంజనేయులు, జంగయ్య, నర్సింలు, కృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా విమోచన దినోత్సవం


కేశంపేట: విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ అధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రఘురాంగౌడ్ విమోచన ఉద్యమంలో మృతి చెందిన అమరులకు నివాళులర్పించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌గౌడ్, నర్సింలు, ఐలయ్య, మోటే శ్రీను, లింగయ్య, నర్సింలు, మల్లేశ్, మహేశ్, శ్రీనివాస్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల: రజాకార్ల చెర నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజును విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని బీజేపీ మండల నాయకుల అన్నారు. మండల కేంద్రంలో మండల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎందరో తెలంగాణ ప్రజల పోరాటాల ఫలంగా వీరుల బలిదానాల ఫలితంగా నిజాం నిరంకుశ కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రం విమోచనం పొందిందన్నారు. ఇది ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అనంత్‌రెడ్డి, మిట్ట వెంకటరంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, అభిషేక్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


చేవెళ్లలో జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

వైభవంగా విశ్వకర్మ జయంతి

పూజల్లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు

చేవెళ్ల: మండల కేంద్రంలోని కొనగట్టులో ఉన్న శ్రీ బ్రహ్మగిరి క్షేత్రంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, సమత, బీజేపీ నాయకులు పాండురంగారెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి, మల్కాపూర్ మాజీ సర్పంచ్ శివారెడ్డిలు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షుడు ఆనంద్‌చారి, రాఘవేందర్, కోశాధికారి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేయాలి

షాబాద్: విశ్వకర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు గోవింద్ రమేశ్‌చారి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మహంకాళి దేవాలయ ఆవరణలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వశాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీనివాస్‌చారి, ఆంజనేయులుచారి, రామచారి, నర్సింహాచారి, రవీందర్‌చారి, పరమేశ్వరచారి, ప్రవీణ్‌చారి, రాములుచారి, సుదర్శన్‌చారి తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: మున్సిపాలిటీలో విశ్వకర్మ జయంతిని మంగళవారం స్వర్ణకార సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘంతో పాటు, విశ్వకర్మలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు వెంకట్‌చారి మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్త విశ్వకర్మ అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

మొయినాబాద్: మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గాయత్రి యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి మాతకు పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు నర్సింహాచారి, కమ్మరి శ్రీనివాస్‌చారి, రవిచారి, చిన్నయ్యస్వామి, మోనాచారి, దర్శన్‌చారి తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల: బ్రహ్మగిరి క్షేత్రంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు


మొయినాబాద్: గాయత్రి మాతకు పూజలు చేస్తున్న నాయకులు

గంగమ్మ ఒడికి గణపయ్య

కనుల పండువగా గణనాథుడి నిమజ్జనోత్సవం

వినాయక చవితి నుంచి 11 రోజుల పాటు పూజలందుకున్న విఘ్నేశ్వరుడు మంగళవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ వేలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం అందంగా ముస్తాబు చేసిన వాహనాలపై గణనాథుల శోభాయాత్ర నిర్వహించారు. చెరువుల వద్దకు చేరుకొని గంగమ్మ ఒడికి గణనాథుడిని చేర్చుతూ.. బైబై గణేశా అంటూ వీడ్కోలు పలికారు. చెరువుల వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.


చేవెళ్ల: చేవెళ్లలో నిమజ్జనానికి తరలిస్తున్న రచ్చబండ వినాయకుడు


చేవెళ్ల: గుండాలలో లడ్డూ దక్కించుకున్న పోలీస్ సాయికిరణ్‌రెడ్డి


మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లిలో లడ్డూ వేలం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


మొయినాబాద్: విజయ్‌నగర్ కాలనీలో..


శంకర్‌పల్లిలో వరసిద్ధి వినాయకుడి వద్ద లడ్డూ దక్కించుకున్న విజేతలు


షాబాద్: హైతాబాద్‌లో లడ్డూ దక్కించుకున్న అత్తెలి శ్రీనివాస్‌రెడ్డి


షాబాద్: మల్లారెడ్డిగూడలో..

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

షాబాద్: పేద ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం షాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్, సీనియర్ నాయకులు పీసరి సతీశ్‌రెడ్డి, మండల యువ మోర్చా ఉపాధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు నవీన్, మల్లేశ్, నర్సింలు, బాల్‌రాజు, తదితరులు ఉన్నారు.

కేశంపేట: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ అధ్వర్యంలో మోదీ చిత్రపటం వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మధుసూదన్‌గౌడ్, కంచుకోట నర్సింలు, ఐలయ్య, మోటే శ్రీను, లింగయ్య, కృష్ణయ్య, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల: చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నరేంద్రమోదీదేనన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


షాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కమ్యూనిస్టు వీరుల త్యాగాలతోనే విలీనం

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు

షాద్‌నగర్‌రూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టు వీరుల ప్రాణ త్యాగాలతోనే రాష్ట్రం విలీనమైందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు అన్నారు. పట్టణంలోని యూనివర్సల్ మినీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం మహోన్నత సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విలీన దినమని, విమోచన, విద్రోహ దినం కాదన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలకు ప్రజలందరూ కలిసిరావాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనునాయక్, కుర్మయ్య, ఈశ్వర్‌నాయక్, శ్రీనివాస్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.